మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



జ్వరం



# గోలీలూ లేవు

- యంత్రాలు పనిచేయవు .. వైద్యులు ఉండరు..
- పేరుకే వెల్ నెస్ సెంటర్
- పెద్ద ఆసుపత్రికి మార్చిన ఉపయోగం సున్నా..
- కలెక్టర్ గారు మీరైనా పట్టించుకోండి..?
- పెన్షనర్లు, వృద్ధులు, జర్నలిస్టుల ఆవేదన




వెల్‌నెస్ సెంటర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 17 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు, జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వం ప్రత్యేకంగా సెంటర్లను ఏర్పాటు చేసింది. అయితే వెల్‌నెస్ సెంటర్ల ఉద్దేశం మాత్రం ఎక్కడా నెరవేయడం లేదు. పేరుకే ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. కానీ అక్కడ డాక్టర్లు ఉండరు మందులు అసలే ఉండవు. ఇప్పటికే పలుమార్లు సోషల్ మీడియాలో వివిధ పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారుల్లో మాత్రం స్పందన లేదు. ముఖ్యంగా పెన్షనర్లు జర్నలిస్టులు ఎక్కువ శాతం డయాబెటిస్ వ్యాధితో బాధపడుతున్నారు. వారు బయట మందులు కొనలేని పరిస్థితి ఉన్నది. వెల్‌నెస్ సెంటర్లో కనీసం జ్వరం గోలి కూడా ఈరోజు దొరకని పరిస్థితి నెలకొంది. అంటే వైద్యం జిల్లాలో ఏ విధంగా ఉందో పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి వెల్‌నెస్ సెంటర్‌పై దృష్టి ఉంచాలని పెన్షనర్లు ఉద్యోగులు జర్నలిస్టులు కోరుతున్నారు.

**జనరల్ దవాఖానకు మార్చినా మార్పు రాలే..**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పాత డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో మొన్నటిదాకా వెల్‌నెస్ సెంటర్ కొనసాగింది. ప్రస్తుతం సెంటర్‌ను మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోకి మార్చారు. పాత డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో రెండవ అంతస్తులో వెల్‌నెస్ సెంటర్‌ని కొనసాగించారు. పెన్షనర్లు చాలావరకు వృద్ధులు జర్నలిస్టులు కూడా 55, 60ఏళ్లు పైబడిన వారు ఉండడంతో కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెన్షనర్ల వినతి మేరకు మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలోకి మార్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా సుమారు నెలరోజులు గడుస్తున్న కనీసం జ్వరం గోలి కూడా దొరకని పరిస్థితిలో వెల్‌నెస్ సెంటర్ ఉంది అంటే వైద్యం ఎంత దయనీయంగా మారిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**పట్టించుకోని ఇంచార్జ్..** వెల్నెస్ సెంటర్‌కు ఇన్చార్జి ఉన్నా కనీసం పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పుడూ ఏ విషయం గురించి అడిగినా కూడా ఉన్నతాధికారులకు నివేదించాం లెటర్ పంపించాం అని చెప్పడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పెన్షనర్లు ఆరోపిస్తున్నారు. డయాబెటిస్ రోగులకు నెలకు సుమారు 1500 నుంచి 2500 వరకు మందుల బిల్లు అవుతుంది. ప్రభుత్వం పెన్షనర్లపై జర్నలిస్టులపై భారం పడొద్దు అనే సదుద్దేశంతో వెల్‌నెస్ సెంటర్లో అన్ని రకాల మందులను ఉంచేలా ఏర్పాటు చేసింది. అయితే గత కొంతకాలంగా మందుల నిర్వహణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. సుమారు నెలరోజులు గడుస్తున్న కనీసం జ్వరం గోలి పారాసిటమాల్ కూడా లేదు. అంటే పర్యవేక్షణ లోపం ఇట్టే అర్థమవుతున్నది. ఇక యంత్రాల పరిస్థితి దేవుడెరుగు. కనీసం మందు బిళ్ళలు ఇచ్చినా సరే అంటూ పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసీజీ సేవలు నిలిచిపోయి ఎనిమిది నెలలు గడుస్తున్నా కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. మరి వెల్‌నెస్ సెంటరు ఎందుకు నడుపుతున్నట్లు వాటి ఉద్దేశాలు ఎక్కడ నెరవేరుతున్నట్లు ఉన్నత అధికారులు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## ఆహారం తయారీలో నాణ్యత పాటించాలి : కలెక్టర్




అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట, జూన్ 17 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కలెక్టర్ విసీ హాల్లో ఫుడ్ సేఫ్టీపై అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బందికి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. యాక్షన్ ప్లాన్‌తో డీఈవో తగు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు సబ్బుతో చేతులు కడుక్కునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. వసతిగృహాలను పర్యవేక్షించి రాత్రి బస చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ అధికారులు తనకి చేసి క్లీన్‌అండ్ గ్రీన్ చేయాలని స్కూల్స్ హాస్టల్లో నిర్వహించాలన్నారు. 300 కంప్యూటర్లు అన్ని స్కూళ్లలో అందుబాటులో ఉండాలని డిఈఓని ఆదేశించారు. స్కూల్స్ హాస్టల్లో హాజరు శాతం తెలుసుకున్నారు. ప్రతినెలా 15 రోజులకు ఒకసారి సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, జడ్పీ సీఈవో శైలేష్, డిఇఒ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్

# "ఫస్ట్" అద్భుతం




మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

- మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి
- మహబూబ్ నగర్ ఫస్ట్ నైపుణ్య అభివృద్ధి కేంద్రం స్ఫూర్తిగా సెట్విన్ ద్వారా మహిళలకు శిక్షణా కార్యక్రమాలు
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళిక : రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ మంత్రి వాకిటి శ్రీ హరి
- మహిళలు ధైర్యంగా జీవించాలన్నదే లక్ష్యం : ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 17 ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహబూబ్ నగర్ ఫస్ట్



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే యెన్నం

నైపుణ్య అభివృద్ధి కేంద్రం, సెట్విన్ ద్వారా వివిధ స్వల్ప కాల కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ ఫస్ట్ కార్యక్రమం కింద సెట్విన్ ద్వారా మహిళలకు స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి ఆలోచనతో స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువజన శాఖ పరిధిలో ఉన్న సెట్విన్ ద్వారా మహబూబ్‌నగర్‌లో మహిళలకు శిక్షణా కార్యక్రమాలను పైలెట్‌గా తీసుకొని ఉమ్మడి పాలమూరు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. మహిళలు తలెత్తుకుని గౌరవంగా జీవించినప్పుడే ప్రజా ప్రతినిధులకు గౌరవం ఉంటుందని అన్నారు. స్త్రీ శక్తి తోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పాలమూరు మహిళలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేలా తన శాఖ ద్వారా బాధ్యత తీసుకుంటానని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పథకం మహిళల పేరునే అమలు చేస్తుందని ఆయన తెలిపారు. నారాయణ పేట జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించే ముఖ్యమంత్రి పెట్రోల్ బంక్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి జిల్లాలో పెట్రోల్ బంక్‌లు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు మహిళలు ఎవరికీ తీసిపోర ని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి శిక్షణ నిస్తే కుటుంబం బాగు పడుతుందని అన్నారు. మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి తన నియోజక వర్గంలో పదవ తరగతి చదువుతున్న పిల్లలకు ప్రత్యేకంగా రూపొందించిన 3 డి యానిమేటెడ్ పుస్తకాలు పంపిణీ మార్గదర్శకంగా తీసుకుని మక్తల్ నియోజకవర్గంలో 3718 విద్యార్థులకు అంద చేసినట్లు తెలిపారు. 62శాతం ఉన్న ఉత్తీర్ణత శాతం 100శాతం పెరగడం గమనార్హం అన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలో చేపట్టిన 3డి యానిమేషన్ మెటీరియల్ వచ్చే సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టడానికి కృషి చేస్తామని సి.ఎం.తెలియ చేశారని అన్నారు. మక్తల్ నియోజకవర్గం అమర చింత లో 200 మంది మహిళలు డ్రెస్ మెటీరియల్ డిజైన్, తయారీ ఆర్డర్ చేసి ప్రతి నెల 12 వేల నుండి 14 వేల రూ.లు సంపాదిస్తున్నట్లు తెలిపారు. సెట్విన్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అన్నీ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 45 గంటలు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసింది మహిళలను చైర్మన్గా పాఠశాలలో మౌలిక వసతులు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పేదవారికి సొంత ఇంటి కలను నిజం చేసేలా ఇందిరమ్మ ఇల్లు గొప్ప పథకాన్ని మహిళలు పేరు మీద తీసుకొచ్చి ఇంటి నిర్మాణంకు రూ.5లు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇల్లు నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళల శక్తి యుక్తులు వెలికి తీసి ఆత్మవిశ్వాసంతో ,ధైర్యంతో జీవించేలా మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమం సెట్విన్ ద్వారా మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో 5 వేల మందికి శిక్షణ లక్ష్యంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 16నెలలలో 1000 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు కూడా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. పయనీర్ కార్యక్రమం ద్వారా ఎం.సెట్ పరీక్షకు 200 మందికి శిక్షణ నిస్తే 114 మంది విద్యార్థులు ఫ్రీ సీట్లు సంపాదించినట్లు తెలిపారు. మహిళలు ఉత్పత్తి చేసే వస్తువులకు మయూరి బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ చేయనున్నట్లు తెలిపారు. మయూరి బ్రాండ్ ద్వారా 700 సీతా ఫలాల బాక్స్‌లు ఐటి కంపెనీలకి ప్రయోగాత్మకంగా మార్కెటింగ్ చేసినట్లు తెలిపారు. సాంస్కృతిక వారసత్వానికి, కళలకు పుట్టినిల్లు అయిన మహబూబ్‌నగర్‌లో సమాజానికి ఉపయోగ పడేలా నవరత్నాలు కార్యక్రమం ద్వారా 9 రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ శాసన సభ్యులు నవరత్నాలు కార్యక్రమం ద్వారా వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు, విద్యకు ప్రాధాన్యత నిస్తూ మహబూబ్‌నగర్ ఫస్ట్ ద్వారా మహిళలకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చి దిద్దటానికి ప్రభుత్వం అనేక విద్యా సంస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఐఐఐటిని ప్రభుత్వం మంజూరుచేసినట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి విద్యానిధి ని ఏర్పాటు చేసి పాఠశాలల్లో మౌలిక -మిగతా4లో..

# విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత

**పాఠశాలకు పునఃప్రారంభం అయిన రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ : దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదులకు శంకుస్థాపన చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, జూన్ 17 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గంలో విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని కొత్తకోట మున్సిపాలిటీలో రూ. 1.50 కోట్ల సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల అదనపు గదుల భవనానికి శాసనసభ్యులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అందులో భాగంగానే ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు గదుల శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కొత్తకోట పట్టణం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు కనీస మౌలిక వసతులు, తరగతి గదులు లేకున్నా ఏనాడు పట్టించుకోలేదని గుర్తు చేశారు. తాను అధికారంలో లేనప్పుడు ఈ పాఠశాలను సందర్శించి, తాను శాసనసభ్యులుగా గెలిచిన వెంటనే ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతులతో పాటు అదనపు గదుల నిర్మాణం చేపడతామని మాట ఇచ్చినట్లు వెల్లడించారు. ఆరోజు ఇచ్చిన మాటను సంవత్సర కాలంలోనే నిలబెట్టుకున్నందుకు గర్వపడుతున్నట్లు అన్నారు. రూ. 1.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బాలికల ఉన్నత పాఠశాల అదనపు గదులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో నిర్మించడం జరుగుతుందని, కేవలం 68 నెలల వ్యవధిలో నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉపాధ్యాయుల నియామకం ఎన్నో సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. పాఠశాలకు పునఃప్రారంభం అయిన మొదటి రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ -మిగతా4లో..

## డంపింగ్ యార్డ్‌ను తరలించాలని రాస్తారోకో



డంపింగ్ యార్డ్‌ను తరలించాలని చేనేత ఉత్పత్తిదారులు రోడ్డుపై రాస్తారోకో

**అమరచింత జూన్ 17, ప్రభాతవార్త:** చేనేత ఉత్పత్తి దారులతోపాటు ఉపాధి కోసం కుట్టు మిషన్ శిక్షణ పొందుతున్న మహిళలకు చేనేత భవనం పక్కనే డంపింగ్ యార్డ్ వల్ల దుర్వాసన వస్తుందని వెంటనే డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ చేస్తూ భారీ ఎత్తున రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, డంపింగ్ యార్డును తరలించాలని అనేకమార్లు జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు చెప్పిన డంపింగ్ యార్డ్ ను తరలించడం -మిగతా4లో..

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఊర్కొండలో 236 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**ఊర్కొండ మండలానికి ..15 కోట్ల సిసి రోడ్ల నిధులు ..**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల జూన్ 17, ప్రభాతవార్త :** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నేడు ఊర్కొండ మండలంలో పర్యటించి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 236 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లను అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం – పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇలాంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి నాణ్యతతో కూడిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి, పలుఅభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామంటూ పేదలను మోసం చేసిందని విమర్శించారు. ఊర్కొండ మండలానికి ఇప్పటి వరకు 15 కోట్ల రూపాయల విలువైన సిసి రోడ్ల పనులకు నిధులు కేటాయించామని గుర్తు చేశారు. త్వరలోనే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారిని కలుసి ఊర్కొండ మండలానికి ఇంటిగ్రేటెడ్ భవనం మంజూరు చేయించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పంపిణీలో పాల్గొన్న లబ్ధిదారులు

## రైతుల ఖాతాలో

# రైతు భరోసా

**జిల్లాలోని రైతులకు 57.32 కోట్లు**

**వనపర్తి, జూన్ 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వరుసగా రెండవ రోజు వనపర్తి జిల్లాలోని రైతులకు రూ. 57.32కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాలో జమ అయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కింద రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుండి 9 రోజుల పాటు ప్రతిరోజు కొంత మందికి రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం వనపర్తి జిల్లా రైతుల ఖాతాల్లో రూ. 95.53 కోట్లు జమ చేయగా మంగళవారం మరి కొంత మంది రైతుల ఖాతాల్లో రూ. 57.32కోట్లు జమ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఇస్తున్న రైతు భరోసా డబ్బులను నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుక్కొని వ్యవసాయ ఉత్పత్తులకే వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు. మిగిలిన రైతులకు సైతం త్వరలో డబ్బులు జమ అవుతాయని తెలియజేశారు.

# ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకోవాలి

**మహిళల రక్షణ పై దృష్టి సారించాలి**

**ట్రాఫిక్ జామ్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేయాలి**

**జడ్చర్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.జానకి**



సీఐ కమలాకర్‌కు సూచనలు చేస్తున్న ఎస్పీ జానకి

**జడ్చర్ల, జూన్17 ప్రభాతవార్త:** ప్రజలతో మానవీయంగా వ్యవహరించాలి, ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకోవాలి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిఐ కమలాకర్ ను ఎస్పీ జానకి ఆదేశించారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్ ను ఎస్పీ డి.జానకి ఆకస్మిక తనిఖీ చేసారు. స్టేషన్‌లోని అన్ని ముఖ్య రికార్డులు, కేసుల నమోదులు, విచారణ పురోగతులు, సెక్యూరిటీ ఏర్పాట్లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్‌కు క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీసింగ్‌ను కొనసాగించాలని సూచనలు ఇచ్చారు. ప్రజల భద్రత, న్యాయబద్ధతే పోలీసుల ప్రధాన కర్తవ్యము. ప్రతి పోలీస్ స్టేషన్ ఒక న్యాయదేవాలయంగా ఉండాలని సూచించారు. బాధితులకు న్యాయం కలిగించే విధంగా ప్రతి ఫిర్యాదునూ పరిశీలించి, తక్షణ స్పందన ఇవ్వాలని , మహిళల రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచే విధంగా విధులు నిర్వర్తించాలి అని పేర్కొన్నారు. జాతీయ రహదారి 44 పై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని. నిత్యం సరియైన ట్రాఫిక్ కదలిక కొనసాగాలని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జాతీయ రహదారి పక్కన వాహనాలను పార్క్ చేయకుండా నిర్బంధ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హై స్పీడ్ వాహనాలపై పక్కాగా నిఘా ఉంచి, అవసరమైనచోట స్పీడ్ బ్రేకర్లు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రాంతాల్లో రెగ్యులర్ గా పెట్రోలింగ్ చేయాలనీ, బ్రేక్‌డౌన్ వాహనాలు లేదా రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలను వెంటనే తొలగించాలని, ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## నేడు ఆత్మకూర్‌కు మంత్రి వాకిటి శ్రీహరి రాక

**ఆత్మకూర్ జూన్ 17, ప్రభాతవార్త :** రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టిన మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి బుధవారం రోజు ఆత్మకూరు పట్టణానికి వస్తున్నట్లుగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు రహమతుల్లా తదితరులు విలేకరులకు తెలిపారు ఈ మేరకు వారు మంగళవారం ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటిసారి ఆత్మకూర్ పట్టణానికి వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి సాయి తిరుమల ఫంక్షన్ హాల్ కార్యక్రమం వరకు భారీ ఊరేగింపు నిర్వహించడమే కాకుండా మంత్రి శ్రీహరి గారికి సన్మాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు అనంతరం ప్రభుత్వం నుండి మంజూరైనటువంటి షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రివర్యులు లబ్ధిదారులకు అందజేయున్నట్లుగా వారు తెలిపారు ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆత్మకూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల మధ్యన ఉన్న వైన్ షాపు తరలించాలి

**ఆత్మకూర్ జూన్ 17, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని సోంసాగర్ కాల నీలో ప్రజల మధ్య నిర్వహిస్తున్నటువంటి బాలాజీ వైన్ షాపును తక్షణమే అక్కడి నుండి తరలిం చాలని హ్యూమన్ రైట్స్ కమిషన్ జనరల్ కౌన్సిల్ మెంబర్ అజయ్ కుమార్ సంబంధిత అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. కాలనీలో నిర్వహిస్తున్నటువంటి బాలాజీ వైన్ షాపు అదే కాలనీలో పాఠశాల మరియు దేవాలయానికి అతి సమీపంలో చేరువగా ప్రభుత్వ నిబంధనలకు



బాలాజీ వైన్ షాప్ ను తరలించాలంటూ ఫిర్యాదు చేస్తున్న అజయ్ కుమార్

వ్యతిరేకంగా నిర్వహిస్తున్న వైన్ షాపును తక్షణమే తరలించి ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా కాలనీ మధ్యలో ఉన్నటువంటి వైన్ షాప్ మూలంగా సాయంత్రం సమయంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం విచారకరమన్నారు . ఇప్పటికైనా ఆబ్కారి శాఖ ఉన్నతాధికారులు స్పందించి బాలాజీ వైన్ షాప్ ను అక్కడి నుండి తరలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ**

**పెబ్బేరు,జూన్17 ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేరు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థి సమస్యలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫార్మ్‌ల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని విమర్శించారు. ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల




సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవిపి నాయకులు

ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న పాఠశాలలపై విద్యాధికారులు తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం జరగడం ఖాయమని హెచ్చరించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మహిళలకు మగ్గం అల్లికల శిక్షణ

**అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలని పిలుపు**

**పెబ్బేరు, జూన్ 17 ప్రభాతవార్త :** బ్యాంకర్ల గ్రామీణ, సహాయకుల అభి. వృద్ధి సంస్థ బైరెడ్ వారి సహకారంతో బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు జర్దోసి, మగ్గం, అల్లికలు పెబ్బేర్ మండలంలోని లిటిల్ స్కాలర్ స్కూల్ పక్కన 19 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు కలిగిన మహిళలకు ఉచిత భోజనం, ఉచిత మెటీరియల్ జర్దోసి మగ్గం వర్క్ ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బి.సత్తయ్య ఫోన్ నెంబర్ 9949104515 ఈ నెంబరుకు కాల్ చేసి వివరాలను చెప్పి ఆధార్ కార్డు జిరాక్స్, ట్రైనింగ్ సమయం 45 రోజులు పూర్తయిన తర్వాత గవర్నమెంట్ సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ బుధవారం నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. పేర్లు ఇచ్చిన మహిళలు తప్పకుండా రాగలరని సత్తయ్య తెలియజేశారు.

## కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు

**శ్రీరంగాపూర్, జూన్ 17 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. గ్రామ రైతులు ఈ సదస్సులో పాల్గొని తమ యొక్క భూ సమస్యలను శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం అర్జీలను పెట్టుకోవడం జరిగింది. శ్రీరంగాపురం నందు నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో మొత్తం 36అర్జీలు రావడం జరిగింది. తహసిల్దార్ రాజు మాట్లాడుతూ బుధ



రెవెన్యూ సదస్సు నిర్వహించిన అధికారులు

వారం కూడా భూభారతి రెవెన్యూ సదస్సు శ్రీరంగాపురంలోని రైతు వేదికలోనే జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ యొక్క భూ సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించడం జరిగింది. సదస్సుల్లో రైతులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కు అందజేత

**నవాబుపేట, జూన్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండాపూర్ గ్రామస్తులైన కొత్త గొల్ల జ్యోతికి జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి,దుశ్యంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు కొండాపూర్ గ్రామ కొత్త గొల్ల జ్యోతి భర్త కృష్ణయ్యకు రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును లబ్ధిదారునికి కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి జడ్చర్ల క్యాంపస్‌లో దుశ్యంత్ రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

సమక్షంలో చెక్కు ఇవ్వడం జరిగింది. లబ్ధిదారు కొత్త గొల్లజ్యోతి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి ఖర్చులో నిమిత్తం సాయం చేసినందుకు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏఎంసి చైర్మన్ హరి లింగం, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొత్త గొల్ల బాలరాజు, పురుషోత్తం రెడ్డి, గోవర్ధన్ గౌడ్, శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**మానవపాడు, జూన్ 17 ప్రభాతవార్త :** సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే విజయుడు కర్నూలులోని ఎమ్మెల్సీ నివాసంలో మంగళవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. అయిజ పట్టణానికి చెందిన రామక్క,మేడికొండ గ్రామానికి చెందిన రంగమ్మ ,వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఇరువురికి ప్రభుత్వం నుంచి రూ. 36,000ల చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జల్లాపురం కరుణసింహారెడ్డి సామాజిక కార్యకర్త శాంత కుమార్ తదితరులు ఉన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం

**వనపర్తి క్రైమ్, జూన్ 17 ప్రభాతవార్త :** పారా లీగల్ వాలంటీర్లకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి జిల్లా పట్టణంలో జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనితీరును వివరిస్తూ అదేవిధంగా సమావేశాలను ఏర్పర్చి ప్రజలలో, విద్యార్థులలో ఏ విధంగా సంస్థ అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. అదేవిధంగా జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలతో నిర్వహిస్తున్న వివిధ స్కీముల గురించి వివరిస్తూ లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్, లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ మెంటల్ ఇల్నెస్ పర్సన్స్, బాల్యవివాహాల గురించి ఆశా, డ్రగ్ అవేర్నెస్ గురించి డిఎడబ్ల్యుఎన్, వంటి స్కీం లలో అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో కలిపిన కమిటీలను ఏర్పరిచి వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి బాధితులకు సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమైన పారా లీగల్ వాలంటీర్స్ విధులు గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ రఘు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జ్

## జిల్లా ఫారెస్ట్ అధికారిపై జాతీయ కమిషన్‌కు ఫిర్యాదు

**బంజారా గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్**

**వనపర్తి, జూన్ 17 ప్రభాతవార్త :** గిరిజన రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్న వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారి పై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు బంజారా గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ జాతీయ ఎస్టీ కమిషన్ ఫిర్యాదు సానుకూలంగా స్పందించి త్వరలోనే వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారికి నోటీసులు అందజేస్తామని చెప్పడం హామీ ఇచ్చినట్లు శివ నాయక్ తెలిపారు. గిరిజన రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటారని, వనపర్తిలోని అటవీ భూమికి ఆనుకొని దగ్గరలో ఉన్న గిరిజన రైతుల వ్యవసాయ భూమి దగ్గరికి గిరిజన రైతులను వెళ్ళనీయకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రైతులపై దాడులకు దిగుతు ఇబ్బందులకు గురిచేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆయన విచారణ వ్యక్తం చేశారు. గతంలో చాలా కాలంగా వ్యవసాయం సాగు చేస్తున్నందుకు గిరిజన రైతులకు ప్రభుత్వాలు పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందని ఇంకా 58 మందికి గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం దగ్గర పెండింగ్ లోనే ఉన్నావని తెలిపారు. అట్టి పోడు భూముల్లో కూడా గిరిజన రైతులకు రానివ్వకుండా ఫారెస్ట్ ఆఫీసర్ పి.రాణి, రేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి కలిసి దాదాపు 80 సంవత్సరాల నుండి గిరిజన రైతుల ఆధీనంలో ఉన్న భూములపై గిరిజన రైతులను



జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్న శివ నాయక్

సాగు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ ఆరోపించారు. గిరిజన మహిళలు సాగు చేస్తున్న భూమి దగ్గరికి వెళ్తే వారిని బూతులు తిడుతూ అనేక ఇబ్బందులకు పెట్టారని ఇట్టి విషయంపై ఈ ఏడాది మార్చ్ 10న వనపర్తి రూరల్ ఎస్సై,డిఎస్పిలకు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని కాబట్టి గిరిజన రైతులపై బూతు మాటలు తిట్టిన ఫారెస్టర్ ఆఫీసర్ పి. రాణి పై రేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సి ఎస్సి అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకొని గిరిజన రైతులకు న్యాయం చేయాలని శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్‌ను కోరినట్లు ఆయన తెలిపారు .

## పెండింగ్‌లో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించాలి

**రైతు సంఘం జిల్లా కోశాధికారి, బి. వెంకటేష్ డిమాండ్**

**అమరచింత జూన్ 17,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలని ధరణి పెట్టిన రైతుల సమస్యల పరిష్కరించడంలో విఫలమయ్యారని రైతు సంఘం జిల్లా కోశాధికారి, బి. వెంకటేష్ అన్నారు. ధరణిలో పెండింగ్ లో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల ఆర్ ఐ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి వెంకటేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ధరణి అమలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని రద్దుచేసి భూభారతి అమలు చేశారని ఇప్పటికైనా రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాలలో భూభారతి సదస్సులు పెట్టిన రైతులు సమస్యలు చెప్పుకోవడానికి ఒకరోజు సమయం సరిపోవడం లేదని రైతుల సమస్యలు పరిష్కారం కోసం గ్రామాలలో భూభారతి సదస్సులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50 శాతం మాత్రమే రుణమాఫీ చేశారని వానాకాలం పంటలకు కొత్త రుణాలు ఇవ్వాలని ఆయన



రైతు సంఘం ఆధ్వర్యంలో మండల ఆర్ఐకి వినతిపత్రం చేస్తున్న నాయకులు

డిమాండ్ చేశారు. అలాగే రైతులకు నకిలీ విత్తనాలు అమ్మకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సమగ్రమైన చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించకుంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజు అంజిరెడ్డి రఘు మోహన్ శంకర్ మహేష్ సాగర్ తదితరు పాల్గొన్నారు.

## ముగిసిన భూభారతి చట్టం అమలుపై రెవెన్యూ సదస్సులు

**ఉప్పునుంతల, జూన్ 17 ప్రభాతవార్త :** ఈనెల 3 నుంచి మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులు మంగళవారం ముగిశాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం 2025 అమలుపై మండలంలో తహసీల్దార్ ప్రమీల,ఉప తహసీల్దార్ పరుష్ నాయక్‌ల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులు విజయవంతంగా ముగిశాయి. ముగింపు రోజైన మంగళవారం మండల పరిధిలోని రాయిచేడ్, కంసానిపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు వివిధ సమస్యలపై అధికారులకు అర్జీల ద్వారా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రమీల మాట్లాడుతూ రైతుల సమస్యలపట్ల వారు అందించిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ ప్రారంభిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. సదస్సులో అందించిన అర్జీలపై ఎలాంటి అపోహలకు తావివ్వకుండా సమస్యలను పరిష్కరించేందుకు తాము కృషి చేస్తామని ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ సదస్సులో తహసీల్దార్ ప్రమీల,ఉపతహసీల్దార్ పరుష్‌నాయక్,కంసానిపల్లి మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుజాత, సీనియర్ అసిస్టెంట్ బాల్‌రాం నాయక్, జూనియర్ అసిస్టెంట్ అబ్రహార్, సిబ్బంది శంకర్, ఆదిత్య, శివ, సాయి, స్వప్న, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



రాయిచేడ్‌లో అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ ప్రమీల




కంసానిపల్లిలో అర్జీలను స్వీకరిస్తున్న ఉప తహసీల్దార్ పరుష్ నాయక్

## ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించాలి : ఎంఈఓ ఉషారాణి

**భూత్పూర్,జూన్ 17,ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ పాఠశాలలు పనిచేయాలని,నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవని మండల విద్యాధికారిణి ఉషారాణి స్పష్టం చేశారు.వేసవి సెలవుల అనంతరం ఈ నెల 12నుంచి పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో మంగళవారం భూత్పూర్ పట్టణ, మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో ఎమ్మార్సి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎంఈఓ ఉషారాణి మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు పొందని పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పాఠ్యపుస్తకాలు,నోటు బుక్కులు ఇతర సామాగ్రిని ఆయా పాఠశాలలు స్కూల్స్ ప్రిమిసెస్‌లో కాకుండా మరోచోట విక్రయించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.కొన్ని పాఠశాలలు రెన్యూవల్ చేయకుండా యథాతతంగా నడిపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇట్టి పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.పాఠశాలల్లో మూత్రశాలలు,తాగునీటి వసతులు కల్పించాలని సూచించారు.అపార్ పూర్తి చేయని పాఠశాలలు వెంటనే అపార్‌ను పూర్తిచేసి ప్రమోట్ చేయాలని సూచించారు. అడ్మిషన్ రికార్డులో సరిద్దుకాలు,ఓవర్‌రైటింగ్‌ల్లాంటివి చేయకూడదని,ఆధార్ ఆధారంగా పేర్లను నమోదు చేసి రికార్డులలో ఎంట్రీ చేయాలని కూడా ఎంఈఓ ఉషారాణి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఇంతియాజ్,సీఆర్పీ నాగేంద్రంలతో పాటు ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు వి క్రాంతికుమార్(న్యూ ఎరా టాలెంట్ స్కూల్),సత్యనారాయణ(సాహితీ కాన్సెప్ట్ స్కూల్),గొడుగు వెంకటయ్య(ఠాగూర్‌మెమోరియల్‌స్కూల్),సురేందర్‌గౌడ్(దయానంద విద్యా మందిర్),సి నర్సింహులు(వివేకానంద విద్యాలయ), సత్యం (బాదం సరోజాదేవి స్కూల్),జాకీర్(విద్యా భారతి స్కూల్)లతో పాటు లిటిల్ స్టార్స్ స్కూల్,కాకతీయ స్కూల్స్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



భూత్పూర్ ఎమ్మార్సీ భవన్‌లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తున్న ఎంఈఓ ఉషారాణి

## నిరుద్యోగ యువతకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగ నియామకాలు

**ప్రాంతీయ సంచాలకులు కె.రాగుల్**

**వనపర్తి, జూన్ 17 ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ 2025 ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రాంతీయ సంచాలకులు కె. రాగుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ రెండవ తేదీన వెలువడిన ఈ ఉద్యోగ నోటిఫికేషన్ పూర్తి వివరాల కొంకు, పోస్టులు, విద్యార్హతలు, వయస్సు తదితర వివరాలకొరకు హెచ్‌టిటిపిఎస్. ఎస్ఎస్‌సి. జిఓవి. ఇన్ వెబ్‌సైట్‌ను శోధించాలని సూచించారు. దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాల్సి ఉంటుందని, దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 23 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. పోటీపరీక్షను జులై 24 నుండి ఆగస్టు 4 వరకు 24సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందని,తెలంగాణలో 3సెంటర్లు ఏర్పాటుచేసినట్టు తెలియజేశారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా పోలమ్మ ఉత్సవాలు



పోలమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, జూన్ 17 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని కాట్రేవు పల్లిలో మంగళవారం పోలమ్మ ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవత అయిన పోలమ్మ అమ్మవారి ఆలయానికి మహిళలు భక్తులు బోనం కుండలతో ఊరేగింపుగా తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవతల చల్లని దీవెనలు తమపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి కోళ్లు, మేకలను బలి ఇచ్చారు.

## టాస్క్ రీజియన్ సెంటర్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమం

**మహబూబ్‌నగర్, జూన్ 17, ప్రభాతవార్త:** యువతకు ఉద్యోగ లక్ష్య సాధనలో భాగంగా నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ సహకారంతో టాస్క్ రీజియనల్ సెంటర్‌లో నైపుణ్య శిక్షణ కార్య క్రమం నిర్వహించనున్నట్లు టాస్క్ రీజియనల్ సెంటర్ స్టేట్ హెడ్ నవీన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రోగ్రామింగ్ స్కిల్స్, సి లాంగ్వేజ్, జావా ఫండమెంటల్స్, హెచ్‌టిఎమ్ఎల్ అండ్ సిఎస్ఎస్, పైథాన్ ప్రోగ్రామింగ్, అరథమెటిక్ అండ్ రీజనింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగు అంశాలపైనా శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి శిక్షణ తరగతులు డిప్లొమా, డిగ్రీ, పీజీ ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు హాజరు అయ్యే విద్యార్థులు +91 9908092738 నెంబర్‌ని సంప్రదించి లేదా పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలో గల టాస్క్ ఆఫీస్‌లో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని టాస్క్ రీజినల్ సెంటర్స్ స్టేట్ హెడ్ నవీన్ రెడ్డి తెలిపారు.

## అంగన్‌వాడిల్లో అనుకరణ ద్వారా విద్యాబోధన

**జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారి జరీనా బేగం**



అమ్మ మాట అంగన్‌వాడి పాట కార్యక్రమంలో పాల్గొన్న జరీన బేగం

**మహబూబ్‌నగర్ జూన్ 17 ప్రభాతవార్త:** అంగన్‌వాడి కేంద్రాల్లో ఆట, పాటలు, అనుకరణ ద్వారా పిల్లలకు విద్యాబోధన చేస్తాంని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం క్రిస్టియన్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డీడబ్ల్యూఓ జరీనా భాగం మాట్లాడుతూ అమ్మఒడి తర్వాత మలి బడి అంగన్ వాడి కేంద్రాలు అని అన్నారు. పిల్లలు ఐదేళ్లు నిండిన తర్వాత బడికి చేరేలోపు అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. పిల్లలు కోరుకునే విధంగా సంభాషణ, ఆట, పాటలతో విద్యాబోధన చేస్తారని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలని, త్వరలో ప్రభుత్వం నుంచి యూనిఫామ్‌లు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ రాధిక, సూపర్ వైజర్ వలీమ్ సుల్తానా, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సిబి శ్రీ పూజిత, అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**అమరచింత, జూన్ 17,ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రతి నెల 6000 ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, మండ్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండ్ల రాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికులతో పాటు ఆటో డ్రైవర్లకు నష్టం జరిగే జీవోలను ప్రభుత్వం అమలు చేసి కార్మికులను మోసం చేసిందని ఆయన అన్నారు. కార్మికులను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రోడ్డు ప్రమాదాలలో మరణించిన, గాయపడిన ప్రమాద బీమా కంపెనీల ద్వారా గతంలో కార్మికులకు భీమా వచ్చేదని కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడ్ వల్ల చట్టాలను రద్దు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆటో కార్మికులకు రాజీవ్ వికాసం పథకం ద్వారా ఉపాధి కల్పించాలని, అలాగే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులను ఐక్యం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధపు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎన్ రమేష్, సూర్యవంశం, రాము, వెంకటేష్, నిస్సార్, వెంకీ, అసిరెడ్డి, రాము, బి రమేష్, బి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహాయ బీసీ అభివృద్ధి అధికారి ఆంజనేయులుకు సన్మానం



సహాయ బీసీ అభివృద్ధి అధికారి ఆంజనేయులును సన్మానిస్తున్న రాచాల

**వనపర్తి,జూన్ 17 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు సాగర్‌ని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఆంజనేయులు సాగర్ గత 13ఏళ్లుగా బీసీ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్నారని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకునే వ్యక్తిత్వం గలవారని, ఎంతో మంది పేద విద్యార్థులను చేరదీసి ఉన్నతంగా తీర్చిదిద్దాడన్నారు. ఎంతో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఆయన ప్రమోషన్ పొంది సహాయ బీసీ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని, ఇకపై జిల్లాలోని హాస్టల్ విద్యార్థులకు వసతి, భోజనం తదితర విషయాల్లో ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటాడన్న నమ్మకం తమకుందన్నారు. ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న పథకాల విషయంలో అవగాహన కల్పించి వారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్రసాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు దివాకర్ గౌడ్, అరవింద్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

**పెబ్బేరు, జూన్ 17 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలోని మేనేజర్ గణేష్‌బాబుపై చర్యలు తీసుకోవాలని పెబ్బేరుకు చెందిన బాధితుడు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. జనన ధ్రువీకరణ పత్రం కొరకు వచ్చిన ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నాడని తెలిపారు. జనన ధ్రువ పత్రం కోసం దరఖాస్తు చేసుకొని రోజులు గడుస్తున్న పట్టించుకోకుండా ఇష్టానుసారంగా బాధితులను దూషిస్తున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ చెప్పినా కూడా నేనే రాజు నేనే మంత్రి ఎవ్వరికీ చెపుకుంటావో చేపుకో అని బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ మేనేజర్ గతంలో మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు చేపట్టి వారం రోజులకే తన సీట్ స్థానంలో మున్సిపల్ కమిషనర్‌గా అశోక్ రెడ్డి భాధ్యతలు తీసుకోవడంతో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట కూడా వినడం లేదని సిబ్బంది చెవులు కొట్టుకుంటున్నారని తెలిపారు. కమిషనర్ సీటు వచ్చినట్లే వచ్చి ఊసిపోవడంతో కోపమంతా ప్రజలపై చూపిస్తున్న మున్సిపల్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. పెబ్బేరు ప్రజలకు మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబుతో అవసరం పడితే చుక్కలు చూపిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్‌లో ఉన్న సిబ్బంది కూడా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ప్రజలకు ముప్పు తిప్పలు పెడుతున్నారు. చదువుకున్న తల్లిదండ్రులకే ఇలాంటి తిప్పలైతే ఏమి తెలియని అమాయకులను ఎన్ని ముప్పు తిప్పలు పెడుతున్నారో ఒకసారి ఆలోచించాలని ఆవేదన వ్యక్తం చేశారు. పైరవికారులకు తొందరగా పనులు చేసుకుంటూ మిత్రులకు సహకరించకపోవడంతో ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆయనపై మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని పెబ్బేరు ప్రజలుగా కోరుతున్నారు.

## బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం.డి అక్బర్ బాషా నియమకం



ఎండి అక్బర్ భాషకు నియామక పత్రం అందజేస్తున్న జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఎండి ఖలీల్

**వనపర్తి రూరల్, జూన్ 17 ప్రభాతవార్త :** మంగళవారం బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఖిల్లా ఘనపురం మండలం ఆగారం గ్రామానికి చెందిన యండి అక్బర్ బాషాను బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించి నియామక పత్రాన్ని జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు యండి ఖలీల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి అందర్నీ కలుపుకు పోతూ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన అక్బర్ భాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చినందుకు స్వార్థం లేకుండా కులమతాలకు అతీతంగా రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపు మేరకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ పార్టీ విస్తరణకు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కాటమోని కృష్ణగౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## అధిక వేగముతో అదుపుతప్పిన ఇసుక ట్రాక్టర్



అదుపుతప్పి కాలువలో పడిన ఇసుక ట్రాక్టర్

**పెబ్బేరు, జూన్ 17 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో మంగళవారం ఉదయం వై.శాఖపురం గ్రామం నుంచి పెబ్బేరు వస్తున్న ఇసుక ట్రాక్టర్ అతివేగంతో పెబ్బేరు బైపాస్ దగ్గర కంట్రోల్ కాకపోవడంతో కాలువలోకి బోల్తా పడింది. ఈ ఘటనకు ముఖ్య కారణం టక్టర్లకు సౌండ్ బాక్స్‌లు ఫిట్టింగ్ చేసి డీజే పాటలతో అధిక స్పీడ్ పోవడం వల్ల ఈ ప్రమాదం ఏర్పడుతుందని, వీటి వలన కూడా ఇబ్బంది కలుగుతుందని పట్టణవాసులు మాట్లాడుకుంటున్నారు. ఈ ఘటనపై అధికారులు స్పందించి టక్టర్లకు డీజే పాటలు లేకుండా, టౌన్‌లో స్పీడ్ పోకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## బిజినేపల్లిలో ఏటీఎం చోరీకి యత్నం




ఏటీఎం వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

**బిజినపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కనే ఉన్న టాటా కంపెనీకి చెందిన ఏటీఎంను దుండగులు మంగళవారం తెల్లవారుజామున చోరీ చేసేందుకు ప్రయత్నించారు. ఏటీఎంకు సంబంధించి ప్రధాన ద్వారం అద్దాలను పగలగొట్టి, విద్యుత్ కనెక్షన్ తో పాటు సీసీ కెమెరాలు తొలగించారు. దుండగులు ఏటీఎం మిషన్‌ను పగలగొట్టే ప్రయత్నం చేయగా అప్పటికే సంబంధిత ఏటీఎం యాజమాన్యానికి ఆన్లైన్ సమాచారం వెళ్లడంతో అప్రమత్తమైనట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని నాగర్ కర్నూల్ సీఐ కనకాయ్య గౌడ్ ఎస్సై కె. శ్రీనివాస్ పరిశీలించి వివరాలు సేకరించారు. సంబంధిత కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసులు వివరించారు.

## ఎస్సైను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఎస్సైని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మానవపాడు, జూన్ 17 ప్రభాతవార్త:** ఉండవల్లి మండలానికి నూతన ఎస్సైగా శేఖర్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సైను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఎస్సైను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్, భైరాపురం మాజీ సర్పంచ్ రమణ, తదితరులు ఉన్నారు.

## మండలంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు

■ 11 రెవిన్యూ గ్రామాలలో 204 భూ సమస్యల కోసం దరఖాస్తులు



భూ రెవెన్యూ సదస్సులో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ నరేష్

**ఇటిక్యాల, జూన్17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టం తీసుకురాగా ఈ చట్టాన్ని గత ఏప్రిల్ నెల 14వ తేదీ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్టాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించేందుకుగాను జిల్లాలోని ఇటిక్యాల మండలం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మే 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు గ్రామాలలో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అనంతరం జిల్లాలోని అన్ని మండలాలలో కూడా జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాల మేరకు జూన్ 5వ తేదీ నుండి భూ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుండగా ఎర్రవల్లి మండలంలో 11 రెవెన్యూ గ్రామాలలో ఈనెల 5వ తేదీ నుండి 17వ తేదీ వరకు తహసిల్దార్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా చివరి రోజు మంగళవారం కారపాకుల గ్రామంలో ఆర్ఐ షంషీర్ ఆధ్వర్యంలో కొనసాగి మండలంలో రెవిన్యూ సదస్సు ముగిసినట్లు తహసిల్దార్ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 204 వివిధ భూ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తులు చేసుకున్నట్లు తహసిల్దార్ తెలిపారు. బట్లదిన్నెలో27, కొండేరులో 17, ధర్మవరంలో 7, తిమ్మాపూర్‌లో 13, వల్లూరులో 38, రాజశ్రీ గార్లపాడు లో 2, వేములలో55, బి.వీరాపురంలో4, పుట్టాన్‌దొడ్డిలో 16, సాసనూలులో 22, కారపాకులలో 3 మొత్తం 204 దరఖాస్తులు భూ సమస్యల కొరకు రైతుల నుండి స్వీకరించినట్లు విచారించి దరఖాస్తుల పరిష్కారం కోసం కృషి చేస్తామని తాహసిల్దారు నరేష్ తెలిపారు. 11రోజుల పాటు కొనసాగిన రెవెన్యూ సదస్సులలో సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఆర్ఐలు షంషీర్, శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్లు శోభ, రాజేశ్వరి, కంప్యూటర్ ఆపరేటర్లు రాంబాబు, మేఘన, కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్

**నవాబుపేట, జూన్17 ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల అధికారి డిటి సువర్ణ అన్నారు. భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారం మండల పరిదిలోని కోచూరు గ్రామంలో రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సును డిప్యూటీ తహసిల్దార్ సువర్ణ, గ్రామ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతీ మండల కేంద్రంలో కొత్త చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు పదిరోజులుగా సదస్సులను ఏర్పాటు చేసి భూభారతి చట్టంపై రైతుల అనుమానాలను తీరుస్తున్నామన్నారు. దీని ద్వారా అన్ని రకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్త చట్టం ప్రకారం కింది స్థాయి అధికారుల వద్ద తప్పు జరిగితే పైస్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ధరణిలో లేని అనేక వెసలుబాట్లు భూభారతిలోఉన్నాయన్నారు. భూ సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్నా త్వరితగతిన భూభారతి ద్వారా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు డిప్యూటీ తహసిల్దార్ సువర్ణ,సీనియర్ అసిస్టెంట్ జ్యోతి ఆర్ఐ రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, నావడ్ బాలరాజు, రికార్డు అసిస్టెంట్ భీమయ్య కృష్ణయ్యలతో పాటు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 11 ఏళ్ల మోడీ పాలనలో అభివృద్ధిలో భారత్ 4వ స్థానం

■ జిల్లా బిజెపి అధ్యక్షులు రామాంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బిజెపి అధ్యక్షులు రామాంజనేయులు

**ఇటిక్యాల, జూన్17 ప్రభాతవార్త :** 11 సంవత్సరాల ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అభివృద్ధి చెంది ప్రపంచంలోనే నాలుగవ స్థానం సాధించిందని బిజెపి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధితో పాటు అనేక రకాల సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దేవదాస్ నాయుడులు వివరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలన 11 సంవత్సరాలు అయిన సందర్భంగా మంగళవారం విజయ సంకల్ప సభ సమావేశం ఎర్రవల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో అలాగే ఇటిక్యాల మండలంలో నక్కలపల్లి గ్రామంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులురామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్‌బోటే రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసరెడ్డి, అదేవిధంగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దేవదాసు నాయుడు, సీనియర్ నాయకులు నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాసు నాయుడులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, కోవిడ్ కష్టకాలంలో 20 కోట్ల మంది మహిళలకు నేరుగా నగదు సహాయం రైతులకు ఎరువుల సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, గర్భిణీ స్త్రీలకు మాతృ వందన యోజన ద్వారా 18 వేల 593 కోట్లు ఆర్థిక సహాయం, ముద్ర యోజన ద్వారా చిరు వ్యాపారులకు నగదు సహాయం, ఉజ్వల యోజన కింద గ్యాస్ సిలిండర్ల పంపిణీ, వందే భారత్ రైళ్ల ప్రయాణం, 370 ఆర్టికల్ రద్దు, ఆపరేషన్ సింధూర్, స్వదేశీ వస్తువులు వాడకం డిజిటల్ ఇండియా వంటివి అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు బిజెపి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి, నాయకులు మహేష్, నరేష్., మహేంద్ర, జనార్దన్ రెడ్డి, రాజేష్, హరి, మల్లేష్ రెడ్డి, గోవిందు, మహేంద్ర,రవికుమార్‌రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జెండాను మండల, గ్రామస్థాయిలో ఎగరవేయాలి

■ బిజెపి నాయకులు



బిజెపి మండల కార్యవర్గ కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**నవాబుపేట, జూన్17 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండల కేంద్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని జిల్లా నాయకుల సమక్షంలో ఏర్పాటు చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షుల సమక్షంలో మంగళవారం నవాబుపేట మండల కేంద్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. భాజపా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యచరణ చర్చించారు. మండల స్థాయిలో గ్రామాల స్థాయిలో బూతు స్థాయిని పరిష్కారం చేసే విధంగా మండల కమిటీలు వేయాలని ఆయన సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో భాజపా విజయం సాధించే దిశగా గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో నిర్వహించారు. అనంతరం భాజపా రాష్ట్ర కార్యదర్శి ఇన్చార్జి పి. శ్రీనివాస్‌రెడ్డి, మండల ఇన్చార్జి ఆర్ శ్రీనివాస్‌గౌడ్, నవాబుపేట మండలం అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ మండల కమిటీలలో మహిళలకు సుమచిత స్థానం కల్పించాలని మండల కమిటీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసి రానున్న రోజుల్లో బిజెపి జెండాను మండల,గ్రామస్థాయిలో ఎగరవేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం జనార్దన్ రెడ్డి, జిల్లా బీజేవైఎం నాయకులు అర్జున్‌రెడ్డి, జిల్లా బిజెపి నాయకులతో పాటు మండల ఉపాధ్యక్షులులోకి లేవు రజిత, రాజేష్ యాదవ్, యాదయ్య, గౌడ్, విటల్, జనరల్ సెక్రెటరీ గణేష్ చారి కాకర్లపాడు, చౌదూర్ మల్లేష్ యాదవ్, కోశాధికారి రాఘవేందర్, మధుసూదన్ గోపాల్ గౌడ్‌రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టాన్ని అమలు చేయాలి




తహసీల్దార్ రవికుమార్‌కి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**అమరచింత జూన్ 17.ప్రభాతవార్త:** జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు వ్యవసాయ కూలీలకు , రైతులకు సమగ్ర వేతన చట్టాన్ని అమలు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, కె. రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్, రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి బోనాసిస్తున్న గత ఏడాది రైతులకు బోనాస్ పెండింగ్ ఉన్నదని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాలు అరికట్టడానికి వ్యవసాయ అధికారులతో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని వాగ్దానం చేసిన ఇప్పటివరకు రెండు లక్షల ఉన్న రైతులకు రుణమాఫీ కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, నాగరాజ్, ఆనంద్, మోహన్, ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య



విద్యార్థులకు పలకలు అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, జూన్17 ప్రభాతవార్త:** ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణమైన విజయాన్ని తాసిల్దార్ తిరుపతయ్య అన్నారు. మంగళవారం దామరగిద్ద మండలం గడప గ్రామం ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా విఠలాపూర్ హై స్కూల్ మాజీ చైర్మన్ మహమ్మద్ రఫీ విద్యార్థులకు ప్రతి సంవత్సరం అందించే పలకలను ఈసారి తహసిల్దార్ తిరుపతయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా సమయపాలనతో పాఠశాలలకు రావాలన్నారు. పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తే అన్ని సౌకర్యాలు ఉంటాయన్నారు. పిల్లల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణ, డీలర్ రాములు, మాజీ సర్పంచ్ భీమప్ప, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం కరపత్రం విడుదల

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 17 ప్రభాతవార్త:** యోగా బంధువులందరికీ సహకారంతో అంతర్జాతీయ యోగా దినోత్సవం 21 జూన్ కార్యక్రమ కరపత్రమును నేడు ఉదయం 7.00 గంటలకు సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్ నందు కరపత్ర విడుదల కార్యక్రమంలో అందరూ సకాలంలో హాజరై అంతర్జాతీయ యోగా దినోత్సవం 21 జూన్ విజయవంతం కావడానికి ఒక మంచి సంకేతంగా నిలవాలని కోరుతామని కోటకొండ యోగ టీచర్ ప్రియాంక అన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయంతం చేయాలని పతంజలి యోగ సమితి సేవా భారతి ఆయుష్ వైద్య విభాగం విశ్వ మానవతా సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**నారాయణపేట ప్రతినిది, జూన్ 17 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం పరిధిలోని మద్దెలబీడ్ 11కేవీ లైన్ మరమ్మతు కారణంగా మద్దెల్‌బీడ్ దామరగిద్ద తండాలకు నేడు ఉదయం 11గం.ల నుండి మధ్యాహ్నం 3గం.లవరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దామరగిద్ద ఏఇ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం




యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆయుష్ వైద్యాధికారులు

**బిజినేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:** నిత్యం యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా జీవిస్తామని ఆయుష్ వైద్యాధికారి డా. అజహర్ అన్నారు. పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టీఎస్ఎం హైస్కూల్ విద్యార్థులతో మంగళవారం అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యోగా వాక్ నిర్వహించి యోగా ఆవశ్యకతపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం టీఎస్ఎం హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో సూక్ష్మ వ్యాయమాలు, యోగాసానాలు, ధ్యానం చేసి వాటి వల్ల కలిగే లాభాలను వివరించారు. ప్రతి ఒక్కరు ఉదయం, సాయంత్రం విధిగా యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవనం సాగిస్తారని ఆన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాలస్వామి,మహమూద్,విశ్రాంత ఉపాధ్యాయుడు గాడి సురేందర్, కొంకలి మదు, యోగా ఇన్‌స్ట్రక్టర్స్ శివప్రసాద్, శివలీల, శివకుమార్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న స్నేహ మిత్ర మండలి సభ్యులు

**నారాయణపేట ప్రతినిధి జూన్ 17 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో స్నేహ మిత్ర మండలి సభ్యుడు ప్యారసాని వెంకట్ రాములు ఆకస్మిక మరణం పొందారు. ఆ కుటుంబం ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగా ఉండడంతో మంగళవారం స్నేహ మిత్ర మండలి సభ్యులు,మిత్రులంతా కలిసి ఆయన భార్యకు రూ.20 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. స్వర్గస్తులైన తమ మిత్రుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి, సభ్యులు డి.మల్లేష్, గుత్తి రమేష్, శివకుమార్,సురేష్,వకీల్ ప్రశాంత్, గోపాల కృష్ణ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ

◆ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్

**నారాయణపేట ప్రతినిది, జూన్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా రైతు అకౌంట్లో రైతు భరోసా డబ్బులు జమవుతున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం రెండు ఎకరాల వరకు ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. మంగళవారం మూడు ఎకరాలు ఉన్న రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున అందినట్లు పేర్కొన్నారు. జిల్లాలో రెండో రోజుమొత్తం 94354 రైతులకు గాను రూ.60.5 కోట్లు నిధులు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ అయ్యాయి. జిల్లాలో రైతుభరోసాకు 178017మంది రైతులు అర్హులుగా గుర్తించామనిఅందుకు257.84 కోట్లువచ్చేఅవకాశంఉన్నట్లు తెలియజేశారు.

## నూతన ఎంఈఓగా ఎంపికైన మాధవి



నూతన ఎంఈఓను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణ పేట, జూన్ 17 ప్రభాతవార్త :** ఉట్కూర్ ఎంఈఓగా మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిహెచ్ఎం శ్రీమాధవికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోవర్ధన్, మండల గౌరవ అధ్యక్షులు ఫజల్ అహ్మద్, ఉట్కూర్ కాంప్లెక్స్ జిహెచ్ఎం కుసుమ,సీనియర్ కార్యకర్తలు పద్మావతి, ప్రేమకుమారి,గురునాథ్, లక్ష్మారెడ్డి,లియాఖత్,అబ్దుల్‌సమద్, ఆంజనేయులు, రవికుమార్,నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలి

**బిజినేపల్లి,జూన్ 17 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను సకాలంలో పూర్తి చేసుకొని లబ్దిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం పొందాలని ఎంపీడీవో కతలప్ప అన్నారు. శాయిన్ పల్లి గ్రామంలో మంగళవారం 20 ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఇంటి నిర్మాణాలకు మాజీ సర్పంచ్ అవంతి శంకర్ భూమిపూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం నియమించిన సబ్ ఇంజనీయర్ పర్యవేక్షణలో ఇంటి నిర్మాణాని చేసుకోవాలని సూచించారు. విడుతల వారీగా రూ.5 లక్షల నగదు లబ్దిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అవంతి శంకర్ మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ఇళ్లు లేని నిరుపేదలకు 20 ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డిలకు లబ్దిదారులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదేళ్లుగా ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరి కావడం అభినందనీయమన్నారు.

